# తనదాకా వస్తేనేకాని

వసంతకు మొదటి నుంచీ పిల్లలను గారాబం చెయ్యడమంటే అసహ్యం. వాళ్ళది అంత వున్న సంసారం కాదు. కాని అంత లేనిది కాదు. కుచేలమ్మ గారికి సుబ్బారావు గారికి వసంతే ప్రథమ సంతానం. అయినా కూడా వసంత తన తరువాత పిల్లలను గారాబం చేసేది కాదు. అసలు దగ్గరకే రానిచ్చేది గాదు. కాని వాళ్ల నాయనమ్మ మహాలక్ష్మమ్మ గారు మాత్రం "ఇల్లా అయితే ఇంక నువ్వు ఏం సంసారం చేస్తావే" అని

రాళ్లబండి సావిత్రి (14 సం॥)
హైదరాబాద్

దెప్పుతూ వుండేది. ఆ మాటలంటూంటే వసంత ధుమ ధుమలాడుతూ అక్కడ నుండి వెళ్లిపోయేది. ఈ కాలపు పిల్లలందరి మల్లేనే వసంతకు చదువుకోవాలని వుండేది. ఆమె ఎం. బి. బి. ఎస్. చదవాలని కలలు కనేది. నెమ్మది నెమ్మదిగా వసంత 16 ఏండ్లకు స్కూల్ ఫైనల్ పాసయింది. దాంతో అంతకు ముందునించే సణుగుతున్న మహాలక్ష్మమ్మ గారు ఒకనాడు అన్నాల ముందర సుబ్బారావు గారితో "ఏంరా అబ్బాయ్! ఇంక దీనికి పెండ్లి చేయదలుచుకోలేదా!" అని గట్టిగా అడిగారు. "చేద్దాం. తొందరేమమ్మా. చేద్దాంలే" అని చెయ్యి కడుక్కోడానికి వెళ్లిపోయారు. ఈవిడ లో లోపల గొణుగుడు మొదలు పెట్టింది.

వసంత కాలేజీలో చేరింది. అయినా సుబ్బారావు గారు పెళ్లి సంబంధాలు చూస్తూనే వున్నారు.

వాళ్లింట్లో వసంత తర్వాత ఒక తమ్ముడు, ఒక చెల్లెలు వున్నారు. వాళ్ల నాయనమ్మ మహాలక్ష్మమ్మ గారు వాళ్లను తెగ గారాబం చేసేది. ఇది వసంతకు గిట్టేది కాదు. దాని వలన పిల్లలు పాడవు తారని, వాళ్లను అల్లా పెంచ కూడదని ఆమె అభిప్రాయం. దానికి తోడు చదివిన చదువు మరింత దోహద మిచ్చింది. మహాలక్ష్మమ్మ గారు పిల్లలు ఏం



వాళ్లు కావాలన్నది నే కాదన లేను


# తనదాకా వస్తేనేకాని....

కావాలంటే అది చేసేది. వసంత అల్లా చెయ్య వద్దని రోజుకు రెండు మూడు సార్లయినా పోట్లాడేది.

ఒకనాడు మహాలక్ష్మమ్మ గారు మడి కట్టుకుని వంట చేయబోతోంది. ఇంతలో చిన్న మనుమరాలు లక్ష్మి వచ్చి "మామ్మా అన్నంలోకి ఏం చేస్తున్నావ్?" అంది "వంకాయకూర, చారు, పప్పు చేస్తున్నానమ్మా అందావిడ.

ఆ పిల్ల వెంటనే "ఇవ్వాళ బీరకాయ కూరే వండాలి" అని నన్నవి రాగం మొదలు పెట్టింది. "ఏడవకే ఏడవకు అల్లాగే చేస్తా" అని "ఒరేయ్ సుబ్బడూ నువ్వు బజారుకు వెళ్లి ఓ వీశెడు బీరకాయలు తే. ఇక్కడున్నట్టు రావాలిస్మా"అంది.

ఇదంతా వింటున్న వసంత వచ్చి "ఏడేండ్ల పిల్ల చేస్తున్న కూర కాదని వేరే కావాలంటే చెయ్యాలా. ఇది వాళ్లను పాడు చెయ్యడం కాక ఏమిటే?" అంది.



మా తాతయ్య చేతికర్ర

—కె. లక్ష్మీవరప్రసాదేవి (8) ఏలూరు.



రైతు రాజా!

—పి. మాధవరావు, విజయవా

"నాకు తెలియదు తల్లీ. నీతో నేను వేగలేకుండా వున్నాను. ప్రతి విషయం నీకెందుకు. నా చాత గాదు. నే చదువుకో లేదు. కాని నీ పిల్లల్ని అల్లా పెంచుకో అమ్మా. నా నోటితో వాళ్లు కావాలన్నది నే కాదన లేను" అంటూ చేతులు త్రిప్పుతూ మాట్లాడింది. దాంతో వసంత చరచరా తనగదిలోకి వెళ్లింది.

ఇంటర్ చదువుతుండ వసంతకు మధుసూదనరావు తో పెళ్లయిపోయింది. అయి చదువు మానకుండా కంటిను చెయ్యమని మధు అనగానే ఉ తబ్బిబ్బైపోయింది వసంత. ఆ గారుకూడా దీనికి చేయూత ని డం అందర్నీ ఆశ్చర్యపరచింది.

మొత్తానికి ఎమ్. బి. బి. ఎ చదువుతోంది వసంత. పెళ్లి

## తనదాకా వస్తేనేకాని....


నప్పటి నుంచీ తన ఆదర్శాలను చేతల్లో చూపి, తన పిల్లలను నాయనమ్మల పెంపకపు పిల్లలల్లే కాక, చదువుకున్న తల్లిదగ్గర పెరిగిన పిల్లలుగా, మణి పూసలుగా చెయ్యాలనుకుంది. దానికి పునాదులు కూడా ఏడాది చదువుతుండగా పడ్డాయి. వసంతకు చక్కటి, ముద్దులు మూటగట్టే పాపాయి పుట్టింది. అయినా పాపాయి భారం మొయ్యటానికి సుభద్రమ్మగారు రెడీగా వున్నారు. వసంత చదువుకి ఆటంకం లేదు.

ఇల్లాగే మరో మూడు ఏండ్లు ఇట్టే గడిచి పోయాయి. ఇప్పుడు వసంత ప్రాక్టీస్ పెట్టింది. లత చిన్నప్పటి నుంచీ నాయనమ్మదగ్గర అలవాటు వలన తల్లి దగ్గరకు అంత వచ్చేది కాదు. వసంత ఇంట్లో వుండడంకూడా తక్కువే పాపం. వసంత ఎంత ఆరాట పడ్డా మంచి అలవాట్లు నేర్పడానికి తనకి టయిమ్ లేదు. అత్తగారు తను చెప్పిన మాట వినదు. పిల్లకు గారాబం ఎక్కువైంది.

మూడేండ్ల లత ఒకనాడు తల్లి ఇంట్లో వుండగానే మల్లెపూలు కావాలంది. సుభద్రమ్మ గారు నౌకరును పంపగా వాడు తిరిగివచ్చి "దొరక లేదమ్మ గారూ. ఈ కాలం దొరకవు కదండీ" అన్నాడు. కాని లత మారాం వదల్లేదు.





—బి. గీత (4), బెంగుళూరు.



రైలు

—బి. గీత (4), బెంగుళూరు.



రౌతు

—పీటర్ వల్కర్ (15) జర్మనీ, (మద్రాసులో అతని మిత్రుని పేర పంపించిన చిత్రం)

ఇదంతా చూస్తున్న వసంత వచ్చి లతతో నెమ్మదిగా "అల్లా పంతం పట్ట కూడదమ్మా ఇప్పుడు అవి దొరకవు. ఈ సారి తెప్పించు కుందువు గానిలే" అంది. కాని లత ఏడుస్తూ కిందబడి దొర్లడం మొదలు పెట్టింది. వసంత కోపంతో రెండు అంటించింది.

దాంతో సుభద్రమ్మ గారు "అదేమిటే పూలడిగితే ఇంత రాద్ధాంతమా? తెలియనిది అదికాక పోతే నువ్వూ, నేనూ పడతామిటే పంతం" అంటూ లేవదీయ బోయింది.

"అది కాదత్తయ్యా. మీరూరు కోండి. అసలు దీనికి ఇంత గారాం మీరే చేస్తున్నారు. కాసేపు ఏడవ నివ్వండి" అనగానే ఆవిడకు కోపం వచ్చి "అవునే అమ్మా. నీ ఇష్టం. అది నీ పిల్ల. నన్ను ఏ కాశీకో పంపండి. పీడ విరగడౌతాను" అంటూ పక్కింటికి పెత్తనానికి బయలు దేరింది. లత వచ్చి కాళ్లకు చుట్టేస్తే విదిలించుకుంటూ "అదుగో మీ అమ్మ చదువు కున్నది. శుభ్రంగా పెంచుతుంది. పో అమ్మా" అని అక్కడ నుండి వెళ్లి పోయింది. ఇహ లత ఆరున్నొక్క రాగం శ్రుతి మించింది.

ఇప్పుడిక వసంతకు లతను ఎత్తు కోక తప్పలేదు. అసలు వసంత రూల్ ప్రకారం అల్లా పంతంగా ఏడుస్తున్నప్పుడు పిల్లలను దగ్గరకు తియ్య కూడదు. కాని కాస్సే పయితే ఇల్లు ఎగిరి పోయేట్టుంది. దాంతో ఆదర్శాలను ఆవల బెట్టి దగ్గరకు వచ్చింది ఆ ఆదర్శ మాతృ మూర్తి. అసలే తల్లి దగ్గర అంత చనువు లేదు. అందులో కొట్టింది. మరింత దూరంగాపోయి "మామ్మా" స్వతహాగా పెంకె ఘటం. దాంతో అంటూ అరవడం మొదలెట్టింది.


# రు. 48,755

(గత మూడుపోటీల్లో పంచబడినది)

స్వంత అడ్రెసుగల పోస్టు కవరు పంపినచో బహుమతిపొందిన వారి వివరములు పోటీదార్లకు పంపబడును.

పోటీ నెం. 5 తంతి: "Newera"

## దీపావళి బంపర్

### గ్యారంటీ బహుమతులు:—

ప్రతి ఆల్ కరెక్టుకు రు. 2600/; ప్రతి మొదటి రెండు అడ్డము వరుసలు కరెక్టుగానున్న రు. 600/-; ప్రతి ఒక అడ్డ వరుస కరెక్టుగా నున్న రు 60/-; ప్రతి మొదటి అడ్డ నెంబర్లలో రెండు నెంబర్లు కరెక్టుగా నున్న రు. 6/-. మొదటి నెంబరు కరెక్టుగా నున్న రు. 1/- (ప్రైజ్ ఓచర్) 16 ఎంట్రీలు పంపిన ప్రతి ఒక్కరికి రు1/- (ప్రైజ్ ఓచరు) యివ్వబడును. ఇవిగాక రు. 300/- రు. 200/- రు. 100/- ఎక్కువ సంఖ్య ఎంట్రీలు పంపినవారికి బహుమతులుగా యివ్వబడును.

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

(7) నుండి (23) వరకుగల అంకెలు యీ గళ్ళలో నిలువుగా, అడ్డముగా అయిమూలగా యెటుకూడినా అన్ని ప్రక్కలనుండి మొత్తం (58) వచ్చేట్లు వేయాలి. ఒక అంకె ఒకసారే వాడాలి.

ఇండియాలో ఆఖరు పోస్టింగు తేది 2-11-54. } ఫలితము
విదేశాలలో ఆఖరు పోస్టింగ్ తేది 25-10-54. } 13-11-54

ప్రవేశ రుసుము: ఒక ఎంట్రీకి రు. 1/- (1 షి. 6 పె) నాలుగుఎంట్రీలకు రు. 3/- (4 షి. 6 పె) పదహారు ఎంట్రీలకు రు 10/- (15 షి. 6 పె) పంపవలెను.

**నిబంధనలు:** నిర్ణయించిన ఫీజుతో కూడా సాదా కాగితముమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. మనియార్డరు రసీదు, లేక క్రాసు చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేక బ్యాంకు ... ఎంట్రీల వెంట ఫీజుగా పంపవలెను. (విదేశాలను... ఎంట్రీలవెంట బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లే పంపవలెను.) మీ... పేరు స్పష్టముగా మనియార్డరు కూపనుమీద వ్రాయాలి. సొల్యూషనుకు ఇంగ్లీషు అంకెలే వాడాలి. మీరట్ కంటోన్మెంటులోని పంజాబ్ నేషనల్ బ్యాంకు లిమిటెడ్‌లో డిపాజిట్ చేయబడియున్న సొల్యూషన్‌తో గాని లేక దాని వరుసలతో గాని సరి పోలియున్నవే కరెక్టు సొల్యూషనులనియు లేక కరెక్టువరుసలనియు అంగీకరింపబడును. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయాలి. ఎంట్రీలతో కూడా స్వంత అడ్రసు గల పోస్టు స్టాంపు వేసిన కవరు పంపినచో ఫలితములు ప్రకటింపబడిన వారం రోజుల్లోగా ఫలితము, బహుమతులు గెలిచినవారి పట్టీ పంపబడును.

ప్రమోటర్ తీర్మానము ఆఖరు, న్యాయబద్ధమైనది. మా పోటీలలో పాల్గొనుటకు యిది మిక్కిలి ప్రాధాన్యమైన షరతు.

నెం. 3 పోటీ ఫలితం.

54

| | | | |
|---|---|---|---|
| 20 | 12 | 15 | 7 |
| 14 | 6 | 21 | 13 |
| 11 | 17 | 10 | 16 |
| 9 | 19 | 8 | 18 |

న్యూ ఎరా కాంపిటీషన్సువారు 16 8.54న సీలు కవరులోవేసి వుంచి నేడు మాయెదుట తెరచిన వారి నెం 3 పోటీకి పైన వివరించిన ఫలితము. పై పోటీ కాపీయొకటి మా బ్యాంకులో వుంచబడి యున్నదనియు మేము దృఢపరుచుచున్నాము. పంజాబ్ నేషనల్ బ్యాంకు లిమిటెడ్ కు గాను ఎం. సి. గ్రోవర్ మేనేజరు—మీరట్ కంటోన్మెంట 13-9-54

· మీ ఎంట్రీలు పంపవలసిన అడ్రసు:

**NEW ERA COMPETITIONS (No. 5**

P. B. 15, The Mall, MEERUT (INDIA.)

# తనదాకా వస్తేనేకాని....

వసంతకు ఇప్పుడు మరొక భయం మొదలు పెట్టింది. ఇక తన లత తనదగ్గరకు రానే రాదేమో. ఈ ఆలోచనతో వసంతలో వున్న మాతృ ప్రేమ పెల్లుబికింది. లతను ఒక్క సారిగా హృదయానికి హత్తుకొంది. కారులో ఇద్దరు కలిసి తిరిగి తిరిగి కనకాంబరం పూలతో ఇంటికి తిరిగి వచ్చారు. వాళ్లను చూసి ఆశ్చర్య పోయారు తల్లీ కొడుకులు.

ఇక ఆ నాటి నుంచీ వసంత మారి పోయింది. లత తన నుండి వేరై పోతుందన్న భయంతో కొంత, సహజమైన మాతృస్నేహంతో కొంత లతను పెంచ సాగింది. అంత మరీ ముద్దు చేయదు. ఇది వర లాగానూ వుండదు. అప్పు డప్పుడు తన పతనానికి తనలో తనే విచార సతూ వుంటుంది. పరిస్థితుల బల్యానికి తల ఒగ్గవలసి వచ్చి ప్పుడు ఆ స్థితిలో వున్న మరే స్త్రీ మాత్రం అంతకన్న ఏం చేస్తుంది? సుభద్రమ్మ గారు మాత్రం "ఇప్పుడు నువ్వు నిజమైన తల్లి వయ్యావే" అంటూ వుంటుంది.



పేరంటానికి —బి. వెంకటయ్య, (14) సిద్దిపేట.

ఒకనాడు మహాలక్ష్మమ్మ గారు వసంతను చూడడానికి వచ్చారు. ఆవిడ "అయితే వసంతా నాకు అన్ని శ్రీరంగ నీతులు చెప్పే దానివి కదా. నువ్వు లతను అల్లాగే పెంచుతున్నావా?" అంటూ నవ్వుతూ అడిగేరు. సుభద్రమ్మ గారు సంగతంతా చెప్పగా ఆవిడ పగలబడి నవ్వుతూ "ముత్తానికి ప్రయత్నించా వన్నమాట. కాని తల్లిప్రేమ ఎక్కడకు పోతుందే? మొదట్లో ఎట్లాఅయినా నీ మాట ని... దా మను కున్నావు కా... త చదువుకున్నా నీవూ ఆడదానివే కదా. ఏదైనా తన దాకా రావాలే అమ్మా. ఆ మాతృస్నేహమే అలాంటి దమ్మా" అంటూ ఆవిడ వెళ్లి పోయారు వసంత తలవంచి అమ్మ ప్రాయంగా ఆ మాటలను గ్రహిం చిరునవ్వుతో లత వంక చూసింది లత పరుగున వచ్చి తల్లి కాళ్లు చుట్టేసింది హాస్పిటల్ ప్రయాణానికి.

కేశముల సౌందర్యాభి వృద్ధికి
కాష్మీర్-కుసుం
ఇష్టమైన సూనెలో నానబెట్టుడు
సుగంధ చర్మరక్షణ మలామ్
సౌంటలక్స్
దురద, గజ్జలు, కాళ్లు, మొటిమలకు
ప్రేమలీలా
ప్రసిద్ధమైన మైసూర్ ఊదువత్తులు
నంజన్‌గూడు-పండ్లపొడి
ఫ్యాక్టరీ వారి
నమ్మకమైన 60 ఆయుర్వేద ఔషధములు.
ఏజంట్లు: యునైటెడ్ కంపెనీ, 54, బందరువీధి.
మద్రాసు-1 బ్రాంచి: గాంధినగర్. విజయవాడ-2.